# ధనపతి

- భమిడి వెంకటేశ్వర్లు



ఇంకా అటువంటి ఆలోచనల్నుంచి తేరుకోలేక పోతున్నాడు ధనపతి. మరచిపోలేని అనుభవం... అనుభూతి... మనసునిండా రొదపెడుతున్న ఆశ్చర్యం. దీనికంతకూ కారణం తను ఓ వివాహానికి ఆ మధ్య వెళ్లటమే. ఆ స్నేహితుడి కొడుకు వివాహం చాలా గమ్మత్తుగా, సినిమాటిగ్గా జరిగిందని అందరూ భావించినట్లే తనూ భావించాడు. మాటవరసకైనా సదరు స్నేహితుడు "మా వాడికి పెళ్ళి చేయాలనుకుంటున్నాను" అని ధనపతికి చెప్పలేదు. వారం క్రితం కలిసినప్పుడు కూడా ఏ సంగతీ చెప్పనూలేదు. అటువంటి స్నేహితుడు మూడు రోజుల క్రితం వచ్చి శుభలేఖ యిచ్చి బాంబు పేల్చాడు. అదే ధనపతి బుర్రను పాడు చేస్తోంది రకరకాలుగా.

ఆ పెళ్లి రాజధాని గార్డెన్సులో! అక్కడ సాధారణ ప్రజలు కాదుకదా మధ్య తరగతి చాదస్తులు కూడా ఆలోచించలేని ఫంక్షను హాలు. కేవలం అదనపు పన్నుల ఎగవేతదారులు, బడాబడా నాయకులకే అక్కడ గేట్లు తెరచుకుంటాయి. ఆ హాలు నుంచి పెళ్ళి జరిగాక చెల్లించే బిల్లు మూడు లక్షలదాకా పలుకుతుంది.

ఇప్పుడు ఆ వ్యవహారం చూసేందుకే పెళ్లికి వెళ్లాడు ధనపతి భార్యామణితో. సభాస్థలంలో కళ్లకు చెవులకే పని! తరువాత మనసున్న వారికి పని. ఆ వివాహానికి ముందు మూడుగంటలసేపు సంగీత విభావరి. ఆహ్వానితులకు తగినన్ని శీతలపానీయాలు... మధ్యలో విదేశీ చాక్‌లెట్లు, పాప్‌కార్న్... వెరైటీ ఆకర్షణ.

ధనపతి ఆలోచనలు వేర్వుగా వున్నాయి. "పెళ్లికొడుకు గొప్ప అందగాడూ కాదు.. ఉద్యోగస్తుడూ కాదు. అలా అని చదువూ లేదు. ఆస్తిపాస్తులూ ఏమున్నాయని! అయితే భలేసంబంధం పట్టేసాడు దుర్మార్గుడు" అని. పెళ్లికూతురు తండ్రి భలేగ ఖర్చు చేశాడు... లక్షలు అలా కుమ్మరించాడు... ఏభయి రకాల వంటకాలు భోజనంలోకి... ఛాట్ భండారు బ్రాంచి తెరచినట్టుగా... మిర్చి బజ్జీ, సమోస, పెసరట్టు...

రెండు వేలమంది అతిథులు.

అయిదొందల కార్లు... పదిహేనొందల స్కూటర్లు.. రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణ!

కేవలం డాలరు సంపాదనాపరులు అలా ఖర్చుచేయగలరు... బ్లాక్ మనీ వాళ్ళు కూడా ధైర్యం చేయగలరు.

ధనపతి కుళ్ళిపోతున్నాడు. అసూయతో వూగిపోతున్నాడు. పదిలక్షల కట్నం, నాలుగు లక్షల విలువైన కారు, తొమ్మిది లక్షల ఖరీదుతో ఫ్లాట్. రెండు లక్షల పాకెట్ మనీ, సంసారానికి సరిపడే వస్తువులు యింతోటి పెళ్లికొడుక్కే యిస్తే తన కొడుకు వినోద్‌కు ఎంత వస్తుందో ఆలోచనలకు అందటంలేదు. అప్పటికే వినోద్ తండ్రికి అల్టిమేటం ఇచ్చాడు. "నాకా వయసు పాతికదాటి పోయింది రెండేళ్ళ క్రితమే. పెళ్ళి గురించి ఏం ఆలోచించారు మీరు! మీరు ఆలస్యం చేస్తే నేను రంగ ప్రవేశం చేస్తాను." అంటూ.

దాంతో షాక్ తిన్నాడు ధనపతి.

అప్పటికే తనవద్ద పది సంబంధాలు వచ్చి

## ఆరోగ్య జాగ్రత్తలు

మద్యపానం సేవించడం అంటే మధుమేహాన్ని ఆహ్వానించడమే అవుతుంది. పరిశోధనల ఆధారంగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఎవరైతే మద్యపానాన్ని సేవిస్తారో వారిలో 80% మంది వ్యక్తులు మధుమేహ వ్యాధికి గురయ్యే అవకాశం ఉంది.

మానసిక ఒత్తిడి వల్ల మనస్సుకు ప్రశాంతత లోపించడమే కాదు. దీని ప్రభావం శరీరంపై కూడా పడుతుంది. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రగతి సాధించినప్పటికీ మానసిక ఒత్తిడి, ఏకాంత జీవితం కారణంగా పలువురు అనారోగ్యానికి గురవుతున్నారు.

పడ్డాయి. వచ్చిన సంబంధాన్ని తాను చూసొచ్చిన పెళ్ళితోనే ఆలోచిస్తున్నాడు. వినోద్ కంప్యూటర్ ఇంజనీరు. పైగా విదేశీ కంపెనీలో ఉద్యోగం. పాతికవేల జీతం.. కంపెనీ ఫ్లాట్‌లో వసతి.. ఆఫీసు కారు.. టెలిఫోను... ఇతర సౌకర్యాలు... కాబట్టి ఈ లెవల్లో ఆలోచిస్తున్నాడు ధనపతి. రూపాయలంటే మహా ఆశ అతనికి. "ఎలా నొక్కేయాలి... ఎంత పట్టేయాలి.. ఎలా బుసకొట్టాలి.. ఏ ఆకర్షణ మంత్రం పఠించాలి... తర్వాత ఎలా తిప్పికొట్టాలి..."అనేవి ధనపతి డిక్షనరీలో ప్రాథమిక సూత్రాలు. అతను చాలా తెలివైనవాడు. లిటిగెంటు. ఎవరికీ రూపాయి యివ్వడు. పెళ్ళాం, పిల్లలు యితరులకు ఏదైనా యిస్తే మాత్రం వూరుకోడు. అంతకు నాలుగురెట్లు తిరిగి పొందేవరకూ నిద్రపోడు.

కూతురికి యాభైవేల కట్నం, మరో యాభైవేలు ఖర్చుతో పెళ్ళిచేసి పంపేసి ఆ తరువాత వారి వైపు చూడలేదు. పెద్దకొడుకు పెళ్ళిచేసి నాలుగు లక్షలు టెండరు వేశాడు.

ఇప్పుడు వినోద్ పెళ్ళికి అధమ పక్షం పదిహేను లక్షలైనా పట్టేయాలని ప్లాను. ఎవరు వచ్చి సంబంధం చెప్పినా స్నేహితుడి కొడుకు పెళ్ళి రిఫరు చేస్తున్నాడు. ఎంత ఆలోచించినా, బుర్రపగులకొట్టుకున్నా రేటు పలకటంలేదు... పెరగటంలేదు. అదే ధనపతికి ప్రస్తుత ఆందోళనకు కారణం.

వినోద్‌కి నోట్లు కురిపించే మామగారి కోసం గేలం వేస్తున్నాడు ధనపతి! తన అహంకారాన్ని, అభిజాత్యాన్ని ఏ విధంగా ప్రదర్శించుకోవాలి అనేది తన కర్తవ్యంగా మారిపోయింది. జూబ్లీహిల్సు, బంజారాహిల్సు, మాదాపూర్, కుకట్‌పల్లి నుంచి వచ్చే సంపాదనాపరుల సంబంధాలకే విలువ, ప్రాధాన్యత యివ్వసాగాడు అతను.

* * *

వినోద్ పెళ్ళి ప్రకటన పేపరులో చూసి ఆరేడు మంది ధనపతిని కలిసారు. రుచీ పచీలేని సంబంధాలే అన్నీ! పసలేనివి, పైసలు రానివి మరికొన్ని!

"ఏంతవరకూ వచ్చాయి మీ ప్రయత్నాలు" అడిగాడు వినోద్ ఒకరోజు.

"నీ చదువు, హోదా, జీతంకు తగ్గ సంబంధం రావాలి కదా" అన్నాడు ధనపతి.

"అంతేనా లేక నీ ఫ్రెండు కొడుకు సంబంధంలాటిది రావాలనా"

ఆశ్చర్యపోయాడు ధనపతి.

"అవును మరి.. ఎదుటివారి స్థితిగతులు, స్టేటస్సు మనం చూస్తూంటే-- మన గత వైభవం, చరిత్ర వాడూ తెలుసుకుని రావటంలేదేమో. మనదంతా నడమంత్రపు సిరే కదా... మన కొంపకు కనీసం రంగులుకూడా వేయించలేము. అద్దెకుండే వాళ్ళు కోరిన వసతులు కల్పించలేము. మన యింటితో పోటీ కట్టిన యిళ్ళు రెండు మూడు అంతస్తులు ఏర్పరచుకుంటే మన యింటికి ఏం చేస్తున్నామని, మనకు అద్దెలు కావాలి. కాని అద్దెకుండే వారికి వసతులు ఏర్పరచం" అనేసాడు వినోద్.

ధనపతి షాక్ తిన్నాడు. "నువ్వు పెద్ద జీతగాడివి కదా, నువ్వు చేయించవచ్చు కదా." అనేశాడు.

"మరి అన్నయ్యకొచ్చిన కట్నం ఏం చేశావు." చటుక్కున అడిగాడు వినోద్.

"పెళ్ళి విషయంలో తొందర పడకూడదు... వచ్చేది పోగొట్టుకోకూడదు. వీలయినంతవరకు రాబట్టుకోవటమే యిక్కడ ఫిలాసఫీ" గీతాసారం లెవల్లో చెప్పాడు ధనపతి.

ఒకరోజు ధనపతి యింటికి పెళ్ళి విషయమై "ఆదాయపన్ను శాఖ"లో పనిచేసే కుబేరరావు వచ్చాడు. అతను కూతురు ఫోటో, జాతక వివరాలున్న కవరు యిచ్చాడు. ధనపతికి కుబేరరావు పనిచేస్తున్న డిపార్టుమెంటు నచ్చింది. అది కామధేనువు... కల్పవృక్షం కూడాను. డబ్బు సంపాదించాలంటే అంతకుమించిన శాఖ లేదేమోననిపిస్తుంది చాలా మందికి.

"సెంట్రల్ ప్యారడైజ్ హోటల్లో పెళ్ళి చూపులు ఏర్పాటు చేయాలి" అన్నాడు ధనపతి.

"అలాగే" అన్నాడు కుబేరరావు.

"మూడు రోజుల్లో పెళ్ళి చేయాలి"

"రేపు చేయమన్నా సిద్ధమే"

"పెళ్ళి ఘనంగా చేయాలి... మేము ఆరేడు వందలమంది వస్తాం... పెళ్ళి రాజధాని గార్డెన్సులో చేయాలి" షరతులు వల్లించసాగాడు ధనపతి.

"అయితే మీరు నాకు ఓ సాయం చేయాలి." అన్నాడు కుబేరరావు.

"ఏమిటి" అడిగాడు ధనపతి.

"నా డబ్బు అయిదు లక్షలు ఫిక్సెడ్


ప్రియదత్త
సకుటుంబ సచిత్ర వారపత్రిక

### వినాయక చవితి సంచిక

**ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రిక 3 సెప్టెంబరు 2003 తేదీ కల సంచిక వినాయక చవితి ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. ఈ సంచికకి రచనలు, కార్టూన్లు, కవితలు పంపాలనుకుంటున్నవారు వాటిని పరిశీలనార్థం ఆగస్టు 9వ తేదీ లోగా మా కార్యాలయానికి అందేలా పంపవలసినదిగా మనవి చేస్తున్నాము. ప్రచురణకి స్వీకరించని వాటిని తిప్పి పంపాలని కోరేవారు వాటితో పాటు తగినన్ని తపాలాబిళ్ళలు అతికించిన స్వంత చిరునామా కల కవరు జతపరచవలసినదిగా కోరుతున్నాము.**

**– సంపాదకుడు**

డిపాజిట్టులో వుంది. రెండు నెలల్లో కాల పరిమితి ముగుస్తుంది. ఈలోగా విత్‌డ్రా చేస్తే వడ్డీ నష్టం. మీరు మూడు లక్షలు సర్దుబాటు చేస్తే, ఆ మొత్తం వడ్డీతో చెల్లిస్తాను."

ధనపతికి ఏం చెప్పాలో అర్థంకాలేదు. అతనికి యితరుల మీద నమ్మకం తక్కువ. ఎదుటివాడిని నెగటివ్ దృష్టితో ఆలోచిస్తాడు. అనుమానం ముందుపుట్టి మరోగంటకు పుట్టాడు ధనపతి అని చాలా మందికి తెలుసు.

కుబేరరావు టేబులుమీదున్న స్త్రీమూర్తి ఫోటో చూశాడు. "ఎవరు" అని అడగబోయాడు.

"మా అమ్మ... మా అందరికీ జన్మనిచ్చి, పెంచి పెద్దచేసి అందరినీ పైకి తీసుకొచ్చింది. మళ్ళీ జన్మలోకూడా ఆవిడే నాకు అమ్మగా రావాలి" అంటూ చేతులెత్తి నమస్కరించాడు ధనపతి.

"ఇప్పుడెక్కడుంటున్నారు ఆవిడ"

"మా వూళ్ళోనే... ఆవిడ నా దగ్గరుండమంటే వుండదు. మా అన్నయ్యలు, తమ్ముళ్ళదగ్గరే వుంటుంది. అక్కడ ఆవిడకు బాగా చనువు.." చెబుతున్నాడు ధనపతి వీరలెవల్లో.

"మేము కూడా పదిహేనేళ్ళ క్రితం వరకూ ఆ వూళ్ళోనే వుండేవారం. నాకు మీ అమ్మగారు, నాన్నగారు, అన్నయ్యలు తెలుసు. ఇప్పటికి ఎప్పుడైనా కలుసుకున్నప్పుడు కబుర్లు చెప్పుకుంటుంటాం.." చెప్పాడు కుబేరరావు నవ్వుతూ.

"అయితే అమ్మతో తన అనుబంధం బాగానే తెలిసిపోయివుంటుంది. నా గురించి

## డైమండ్స్ మాస్క్



**ఒ**క్క వజ్రమే ఎంతో అపురూపం అని అనుకుంటాం. ఏ డైమండ్స్ నెక్లెస్సో అయితే ధరించిన వారి వంక అబ్బురంగా చూస్తాం. అలాంటిది వజ్రాల మాస్క్‌ని ధరిస్తే... అదెలా ఉంటుందో చూడాలని ఉబలాటపడటం సహజం కదూ! ఈ ఆలోచనే 'డీబీర్స్' వారికి వచ్చింది. దాంతో టోక్యోలో డీబీర్స్ డైమండ్స్ ఇంటర్నేషనల్ అవార్డ్స్ సందర్భంగా ఓ ప్రదర్శన నిర్వహించారు. అందులో జపాన్ నటి 'యునోకొండ' దాదాపు 450 వజ్రాలు పొదిగి తయారుచేసిన మాస్క్ ధరించి ప్రదర్శనలో పాల్గొంది. ఈ మాస్క్‌ను వైట్‌గోల్డ్‌తోనూ, వజ్రాలతోనూ తయారుచేసి వైట్ గోల్డ్ మాస్క్ అనే ఓ అందమైన పేరు కూడా పెట్టారు. ఇంతకీ ఈ మాస్క్ బరువు ఎంతో తెలుసా? 57.52 క్యారెట్లు.

**- ఆదెళ్ళ**

రివర్సుగేరులో అర్థమైవుంటుంది. యీ పెళ్ళి విషయం అమ్మకు తెలిస్తే, తనకొచ్చే రేటు తగ్గిపోతుంది. అప్పుడు తన ఆశలు ఎలా తీరాలి" అనుకుంటూ ఆకాశంలోకి చూడసాగాడు ధనపతి.

"అమ్మగారు ఎలావున్నారు?" చటుక్కున అడిగాడు కుబేరరావు.

షాక్ తిన్నాడు ధనపతి. ఇదేదో తన జేబుకు చిల్లులు పెట్టే వ్యవహారంగా తోచింది. "ప్రస్తుతం ఆవిడ అన్నయ్య దగ్గరకెళ్ళింది. బహుశా నాలుగైదు నెలలదాకా రాదనుకుంటాను." అన్నాడు అబద్ధంగా, అలవాటుగానే.

ధనపతి గురించి పూర్తిగా అర్థమైపోయింది కుబేరరావుకి. "మరి నేను చెప్పిన విషయం గురించి ఏం చెప్తారు" అడిగాడు చటుక్కున. తను అతని ట్రెండు తెలుసుకునేందుకు అడిగిన పథకం మాత్రమే అది.

"మీ దగ్గర లేకనా ఆ మాత్రం.. ఏదో వెటకారానికి అడుగుతున్నారని కాని. మీ ఉద్యోగంలో నిత్యపంట... కాసుల గలగల... మీ పేరును బట్టే కుబేరులు మీరు..." పంపుకొడ్తున్నాడు ధనపతి తప్పించుకునే రూటులో.

ఆ మాత్రం గ్రహించకపోలేదు కుబేరరావు. "ఆలోచించుకుని చెప్పండి" అంటూ లేచాడు.

"హమ్మయ్య. ప్రస్తుతానికి గండం గడిచింది. వీడిని వదులుకోకూడదు. వీడి దగ్గరున్నదంతా నొక్కేయాలి" అనేవి మెదడులో దొలుస్తున్న ఆలోచనలు.

* * *

నెలరోజులైనా ధనపతిని కలవలేదు కుబేరరావు. అతను గంగవెర్రులెత్తుతున్నాడు. చేతివేళ్ళు కరెన్సీ నోట్లమోతకు- ధ్వనికి ఆరాటపడుతున్నాయి.

ఎయిర్‌పోర్టులో కనిపించాడు కుబేరరావు. గట్టిగా వూపిరిపీల్చాడు ధనపతి. "తమ దర్శనం మళ్ళీ కలగలేదు.. మీరిక్కడ.. ఈ టైములో... " అంటూ ఆగిపోయాడు ధనపతి.

"మీ దగ్గరకు రావలసిన అవసరం లేదులెండి" అని చెప్పకుండా "అమ్మాయిని అల్లుడిని ఫ్లైటు ఎక్కించి వస్తున్నాను.. సింగపూరు వెడుతున్నారు" అన్నాడు కుబేరరావు.

పెదవులు పెగల్లేదు ధనపతికి.

"అల్లుడు సింగపూర్‌లో ఇంజనీరు... కట్నం అడగలేదు. పెళ్ళి ఘనంగా చేయమన్నారు.. ఇంకా ఇటువంటి మహానుభావులుండబట్టే అమ్మాయిల వివాహాలు జరుగుతున్నాయి..." చెప్పాడు కుబేరరావు.

కాని ధనపతికి ఆ మాటలు చెవికి ఎక్కలేదు. అతని చెవిలో కరెన్సీ నోట్ల చప్పుడు ఆగిపోయినట్టు, చేతివేళ్ళు నోట్లను లెక్కపెట్టే అవకాశాన్ని పోగొట్టుకున్నట్టుగాని తోచింది.

దర్జాగా వెళ్ళిపోతున్న కుబేరరావుని, నిలువెత్తుగా షాక్ కొట్టినట్టుగా చూస్తున్నాడు ధనపతి.

